ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

సంక్షిప్తి

ఐ.ఎఫ్.ఎస్ – శ్రీ చిరంజీవ్ చౌధరి, ఐ.ఎఫ్.ఎస్ (ఆర్ఆర్:89), కమీషనర్, ఉద్యాన శాఖ & పట్టు పరిశ్రమ, మరియు పదవి రీత్యా ప్రభుత్వ కార్యదర్శి (ఉద్యాన శాఖ & పట్టు పరిశ్రమ) – తేది. 28.05.2019 న పంత్ నగర్, ఉత్తరాఖండ్ లో జరుగు అంతర్జాతీయ సమావేశములో ప్లీనరీ ఉపన్యాసం చేయుటకు అనుమతి - మంజూరు చేయడమైనది.

సాధారణ పరిపాలన (అ.గో –సి) శాఖ

జి.ఓ.ఆర్.టి సంఖ్య.1103 తేది.20.05.2019

క్రింది వాటిని చదవండి:

1. ఓ.ఎం.ఎఫ్.సంఖ్య.19030/3/2008-ఈ, భారత ప్రభుత్వం, ఆర్థిక మంత్రిత్వశాఖ, వ్యయ విభాగం, తేది:23.09.2008.
2. శ్రీ చిరంజీవ్ చౌధరి, ఐ.ఎఫ్.ఎస్ (ఆర్ఆర్:89), కమీషనర్, ఉద్యాన శాఖ & పట్టు పరిశ్రమ, లేఖ సంఖ్య.సి ఓ హెచ్ టూర్/1-5/2019, తేది.03.05.2019.

>><<

<u>ఉత్తర్వు:</u>

అనుబంధ నియమం 54, ఎఫ్.ఆర్.ఎస్.ఆర్. మరియు 1 వ నిర్దేశము లో జారీ చేసిన ఉత్తర్వుల ననుసరించి, శ్రీ చిరంజీవ్ చౌధరి, ఐ.ఎఫ్.ఎస్ (ఆర్ఆర్:89), కమీషనర్, ఉద్యాన శాఖ & పట్టు పరిశ్రమ, మరియు పదవి రీత్యా ప్రభుత్వ కార్యదర్శి (ఉద్యాన శాఖ & పట్టు పరిశ్రమ) వారికి తేది. 28.05.2019 న పంత్ నగర్, ఉత్తరాఖండ్ లో జరుగు అంతర్జాతీయ సమావేశములో ప్లీనరీ ఉపన్యాసం చేయుటకు అనుమతి మంజూరు చేయుచూ తేది. 27.05.2019 న ముఖ్య కార్యనిర్వాహక స్థలము వదిలి వెళ్ళుటకు అనుమతించడమైనది.

2. పై అధికారి రాను పోను ప్రయాణం చేసిన కాలాన్ని మరియు పర్యటన తేదీని విధి నిర్వహణలో భాగంగా పరిగణించడం జరుగుతుంది.

(ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ గారి ఉత్తర్వుల మేరకు వారి పేరు మీదుగా జారీ చేయడమైనది)

ఎల్. వి. సుబ్రహ్మణ్యం
ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి

ఈ క్రింది వారికి
శ్రీ చిరంజీవ్ చౌధరి, ఐ.ఎఫ్.ఎస్
కమీషనర్, ఉద్యాన శాఖ & పట్టు పరిశ్రమ
చెలింపులు మరియు ఖాతాల అధికారి, ఆంధ్రప్రదేశ్, విజయవాడ
వ్యవసాయ మరియు సహకార (ఉద్యాన శాఖ & పట్టు పరిశ్రమ) శాఖ
ముఖ్య గణకుడు, ఆం.ప్ర. హైదరాబాదు

// ఉత్తర్వులమేరకు జారీ చేయడమైనది //

విభాగాధికారి (అ.గో)